**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 06 నవంబర్, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం: అనకాపల్లి జిల్లా, రాంబిల్లి వద్ద గల ఎన్‌ఏఓబి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

**అయ్యా!**

అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలంలో గల నేవల్ ఆల్టర్‌నేటివ్ ఆపరేషన్ బేస్ (ఎన్‌ఏఓబి) మెయిన్ గేట్ వద్ద గత వారం రోజులుగా వేలాది మంది ఎన్‌ఏఓబి నిర్వాసితులు, మత్స్యకారులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. వీరి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

2005లో ఎన్‌ఏఓబి ప్రాజెక్టు నిర్మాణం కోసం 4,800 ఎకరాల భూమి, శారదా, వరాహ నదులను రాంబిల్లి, ఎస్ రాయవరం మండలాల పరిధిలోగల తొమ్మిది గ్రామాల ప్రజలు త్యాగం చేశారు. 2011లో రాంబిల్లి నుండి ఉమ్మడి విశాఖ కలెక్టరేట్ వరకు రెండు రోజులు పాటు వేలాది మందితో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ లవ్ అగర్వాల్ గారు నిర్వాసితులతో ఒప్పందం చేసుకున్నారు. శారదా, వరాహ నదుల్లో చేపలు వేట చేసుకుంటున్న మత్స్యకారులందరికీ జెట్టి నిర్మాణం చేపడతామని, ఆ జెట్టి నిర్మాణం జరిగే వరకు ఎన్‌ఏఓబి నిర్మాణం జరిగినా చేపల వేటకు అంతరాయం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నేడు దానికి భిన్నంగా వరహా, శారద నదులకు చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. చేపల వేటకు వెళ్లడానికి గేట్లు పెట్టారు. నేడు ఆ గేట్లు నుండి రావద్దని హుక్కుంజారీ చేశారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు దిక్కుతోచని పరిస్థితుల్లో రోడ్డెక్కి తమ నిరసను తెలియజేస్తున్నారు.

స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 75% ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ దానిని ఎన్‌ఏఓబి నిర్మాణ పనుల్లో అమలు చేయడంలేదు. స్థానిక నిర్వాసితులకు ఎల్&టీ కంపెనీ ఉపాధి కల్పించడంలేదు. ఎన్‌ఏఓబి ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన వెల్పుగుండుపాలెం, దేవళ్లపాలెం, పిసినుగొట్టిపాలెం, రేవువాతాడ గ్రామాల ప్రజలకు ఎన్‌ఏఓబి నిర్వాసితుల కాలనీ ఏర్పాటు చేశారు. ఈ కాలనీలో వీధిలైట్లు, రోడ్లు, పారిశుద్యం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. మేజర్ కుమారులు, కుమార్తెలుకు ప్యాకేజీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఎన్‌ఏఓబి ప్రాజెక్టులో భూములు, ఉపాధి కోల్పోయిన ప్రభావిత గ్రామాలైన చిన్న కళవలపల్లి, కొత్తపేట, గోవిందపాలెం, వాడపాలెం గ్రామాలను గుర్తించి ప్యాకేజీ అమలు చేయలేదు. నిర్వాసితుల ఒప్పందం ప్రకారం రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్య, వైద్యం అమలు చేయడంలేదు.

జెట్టీ నిర్మాణం చేసేవరకు ప్రతి మత్స్యకారుడికి నెలకు రూ.18వేలు జీవన భృతి ఇవ్వాలని, వాడనర్సాపురం, కొత్తపట్నం వద్ద డ్రెడ్జింగ్ చేయడం వలన తీర ప్రాంతం 4 నుండి 5 మీటర్లు ఎత్తు పెరగడం వలన వేటకు అంతరాయం కలిగింది. ఈ రెండు గ్రామాల మత్స్యకారులకు డ్రెడ్జింగ్ ప్యాకేజీ తక్షణమే ఇవ్వాలని, మగవారితో సమానంగా మహిళలకు గంపల ప్యాకేజీ లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర సమస్యలన్నింటిని పరిష్కరించాలని వారు ఆందోళన చేస్తున్నారు. మీరు పాదయాత్ర సందర్భంగా ఎన్‌ఏఓబి నిర్వాసితుల సమస్య పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు.

కావున తమరు వెంటనే జోక్యం చేసుకొని ఎన్‌ఏఓబి అధికారులు, నిర్వాసితులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి